ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, ఒంగోలు, ప్రకాశం జిల్లా

నోటిఫికేషన్ నం. 868/A1/2012, తేదీ 26 -05-2023.

<u>గృహ హింస రక్షణ విభాగము ఒంగోలు నందు ఖాళీ గా యున్న లీగల్ కౌన్సిలర్ పోస్ట్ భర్తీచేయు నిమిత్తము</u>

మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, ఒంగోలు నందు నడపబడుచున్న గృహహింస రక్షణ విభాగము నందు ఖాళీగా యున్న లీగల్ కౌన్సిలర్ పోస్ట్ కాంట్రాక్టు పద్ధతిన భర్తీచేయు నిమిత్తము మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరబడుచున్నవి.

| Sl.No | పోస్ట్ | ఖాళీ ల సంఖ్య | 01-07-2022 నాటికి గరిష్ట వయస్సు | నెలసరి పారితోషకం |
|---|---|---|---|---|
| 1 | లీగల్ కౌన్సిలర్ | 01 | 42 సం. దాటకూడదు | 35,000/- |

ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 05, తేది. 08.01. 2013 ప్రకారము లీగల్ కౌన్సిలర్ పోస్ట్ కావలసిన అర్హతలు/ నిబంధనలు దిగువ పొందుపరచడమైనది.

1. లీగల్ కౌన్సిలర్ పోస్ట్ కాంట్రాక్టు పద్ధతిన (1) సంవత్సర కాలము అనగా (12) నెలలకు భర్తీ చేయబడును.
2. దరఖాస్తు దారులు ఎల్.ఎల్.బి /బి.ఎల్. పాస్ అయి ఉండి న్యాయవాదిగా కనీసము (5) సంవత్సరముల అనుభవము కలిగి ఉండవలెను.
3. లీగల్ కౌన్సిలర్ నియమించబడిన అభ్యర్థి న్యాయవాదిగా తమ సొంత ప్రాక్టీసు చేయరాదు.
4. మరియు లీగల్ కౌన్సిలర్ గా నియమించబడిన అభ్యర్థి గృహ హింస చట్టము, రక్షణ అధికారి వారు అప్పగించిన విధులను బాధ్యతగా గృహ హింస చట్టము నందలి సూచనలు ననుసరించుచూ విధులు నిర్వర్తించవలెను.

<u>లీగల్ కౌన్సిలర్ నిర్వహించ వలసిన బాధ్యతలు / విధులు :</u>

1. కౌన్సిలర్ బాధిత మహిళలకు ఈ చట్టము వివరించి గౌరవ జుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్ట్ ల ముందు గృహ సంఘటన నివేదిక (D.I.R) దాఖలు చేయుటకు మరియు కేసు ఫైల్ చేయబడి విచారణ కోసం పోస్ట్ చేయడానికి ఆమెకు సహాయము చేయుట.

2. బాధితులకు న్యాయ సహాయము అందించడము మరియు చట్టపరమైన పత్రాలను రూపొందించడము.
3. కోర్ట్ ల నుండి ప్రతివాది యొక్క సమన్లు పొంది మరల హోం గార్డ్ ల ద్వారా రెండు పార్టీలకు పంపుట.
4. పిటిషనర్ తో పాటు మేజిస్ట్రేట్ కోర్ట్ కు హాజరవుట.
5. మానవ హక్కుల కమిషన్ ద్వారా పంపబడే మనవ హక్కుల కేసుల పై విచారణలు నిర్వహించుట.
6. మేజిస్ట్రేట్ ఆదేశాల ప్రకారము బాధిత మహిళల సమ్మతి తో వ్యక్తిగతముగా లేదా ఉమ్మడిగా భాదిత వ్యక్తు లకు సలహా ఇవ్వటము.
7. అవగాహన శిబిరాలు నిర్వహించడము.
8. DV చట్టము పై నెల వారి మరియు త్రైమాసిక నివేదికలను సిద్ధము చేయటము.
9. సమన్లు మరియు గృహ సందర్శనల సేవ మరియు కోర్ట్ ఉత్తర్వు ల అమలు మొదలైన వాటికి సంబంధించిన నివేదికలను సిద్ధము చేయడము.
10. DV చట్టము ప్రకారము పని చేస్తున్నపుడు PWDV చట్టము రూల్స్ 2006 ప్రకారము విధానాలను అనుసరించి రక్షణ అధికారికి సహాయము అందించడము.
11. రక్షణ అధికారి సమయానుసారము చెప్పే ఇతర పనులు చేయుట.

ఆసక్తి గల అభ్యర్థులు https://prakasam.nic.in / web site నుండి దరఖాస్తు ఫారం డౌన్ లోడ్ చేసుకొని నోటిఫికేషన్ ప్రకారము నిర్దేశించిన ధ్రువ పత్రములతో తమ దరఖాస్తును తేది.27-05-2023 నుండి తేది. 09 -06-2023 సాయంత్రము గం. 5.00 (కార్యాలయము పని దినములలో) జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారిత మరియు రక్షణ అధికారి, గృహ హింస చట్టము – 2005 వారి కార్యాలయము, రామ్ నగర్ 3rd లైన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా నందు సమర్పించవలెను.

జిల్లా కలెక్టర్ మరియు చైర్ పర్సన్,

జిల్లా సెలక్షన్ కమిటీ, ఒంగోలు.